గ్రూప్ 1 పరీక్షలకు గట్టి భద్రతా చర్యలు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ మరియు పోలీస్ 30 యాక్ట్ అములు.

పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలక్ట్రానిక్ సంబంధించిన మరియు జిరాక్స్ సెంటర్లను సాయంత్రం వరకు మూసివేయాలి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : నేడు జరగబోయే గ్రూప్ 1 పరీక్షల నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. శనివారం ఎస్పీ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తు అవస్యకత పై అధికారులకు సూచనలతో పాటు భద్రతపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి నగరంలో 14 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నందుకు అభ్యర్థులు ఆయా సెంటర్లలో నిర్ణీత సమయంలో హాజరు కావాలి పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కొనసాగుతుంది.గ్రూప్ 1 పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్ లు మరియు ఎలక్ట్రానిక్స్ సంబరపడిన షాప్స్ మొదలుగునవి ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు మూసి వేయాలన్నారు.పరీక్షలకు ఎలాంటి ఆటంకం కలగకుండా గట్టి భద్రత చర్యలను పోలీస్ శాఖ తీసుకుందని అభ్యర్థులు తమ వెంట సెల్ ఫోన్లతో పాటు విలువైన వస్తువులు ఏది తీసుకురా కూడదన్నారు పరీక్ష కేంద్రాల వద్ద నిర్ణీత సమయంలో గా హాజరయ్యే విధంగా అభ్యర్థులు సమయాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గ్రూప్ 1 వ్రాత పరీక్షల బందోబస్తు నిమిత్తం జిల్లా ఎస్పి గారి ఆదేశాల మేరకు డి.యస్.పి లు 02, సి.ఐ లు 10, యస్.ఐ లు 14, ఏ.యస్.ఐ/హెచ్.సి , పి.సి లు 100, వీరితో పాటు స్పెషల్ పార్టీలు ప్రతి సెంటర్ నందు డిఎఫ్ఎండి అలాగే అదనంగా రక్షక్ మొబైల్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గ్రూప్ 1 వ్రాత పరీక్షల సెంటర్ల వద్ద బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య గమనిక:అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.అభ్యర్థులు వెంట సెల్ ఫోన్ మరియు ఎలక్ట్రానిక్ సంబంధిత వస్తువులు అనుమతించబడదు.మొత్తం పరీక్ష కేంద్రాలు 14 అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు.అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ హాజరు కావాలి.అభ్యర్థుల కొరకు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద తగినన్ని బస్సు సౌకర్యాలు కలవు.నగరంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డి.యస్.పి వారి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేసారు.

తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు వేరొక పల్లకిపై అప్ర దక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జీయ్యంగార్లు పూలచెండ్లతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరిన ట్లుగా నటించి తానేమి తప్పు చేయలదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నింధాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీవో రమేష్ బాబు, విజివో బాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీసిటీ అకార్డ్ స్కూల్ ప్రధమవార్షికోత్సవం

విశాలాంధ్ర- సత్యవేదు: మంచి గ్రామీణ నేపథ్యంలో పెద్ద పట్టణాలకు దీటైన అధునాతన విద్య, వైద్య, నివాస వసతులు శ్రీసిటీ ప్రత్యేకత అంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అన్నారు. శ్రీసిటీలోనిఅకార్డ్ స్కూల్ ప్రధమవార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీసిటీ ఎండీ విచ్చేయగా, విశిష్ట అతిథులుగా షార్ ఎస్డిఎస్సి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వెంకటరామన్, ఐఐఐటి-శ్రీసిటీ డైరెక్టర్ డాక్టర్ గణేశన్ కన్నబిరాన్, తమిళనాడు రాష్ట్ర ప్రణాళికా సంఘం సభ్యులు డాక్టర్ సుల్తాన్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన గాలి, నీరు, క్రీడాస్థలం ఇతర అన్ని వసతులతో, గ్రామీణ వాతావరణంలో ఆధునిక పాఠశాలను ఏర్పాటు చేసిన అకార్డ్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రపంచ స్థాయి పారిశ్రామిక నగరంగానే కాకుండా, ట్రిపుల్ ఐటీ, క్రియా విశ్వవిద్యాలయం,కొన్ని నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుతో శ్రీసిటీ విద్యాకేంద్రంగా కూడా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పాఠశాల విద్య తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి అనేక రకాల అవకాశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. భవిష్యత్తులో శ్రీసిటీలో అకార్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ కూడా రావాలన్నఆకాంక్షను వ్యక్తం చేశారు.విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టాలని మరియు ప్రొఫెసర్ సతీష్ ధావన్, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి వారి నాయకత్వ లక్షణాలను అనుకరించాలంటూశ్రీహరికోట అంతరిక్ష కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వెంకటరామన్ సందేశాత్మక ప్రసంగం చేశారు. అలాగే డాక్టర్ సుల్తాన్ ఇస్మాయిల్, డాక్టర్ గణేశన్ కన్నబిరాన్ తమ స్ఫూర్తిదాయక ప్రసంగాలతోవిద్యార్థులు, విద్యార్థులతల్లితండ్రులకుపలు సూచనలు చేశారు.అతిథులకు సాదర స్వాగతం పలికిన అకార్డ్ స్కూల్ చైర్మన్ వి.చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లువి.ప్రశాంత్, వి.వివేక్, ప్రారంభ ఉపన్యాసంలో పాఠశాల ఏర్పాటులోతమ అనుభవాలను వివరించారు. తమకు అన్ని సహాయ సహకారాలు అందించిన శ్రీసిటీ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థిని టి.ప్రియ వేసిన అతిథుల ముఖ చిత్రపటాలను అతిథులకే బహూకరించారు.మానవ జీవితంలో రంగుల ప్రాముఖ్యతను తెలియజేసే రంగుల పండుగగా ఈ సంవత్సరం వేడుకల థీమ్ 'వర్ణ ఉత్సవ్' గా పేర్కొన్నారు. దీనిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఏటి పండుగకు ముస్తాబావుతున్న స్వర్ణముఖి నదీతీరం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణపరిధిలో స్వర్ణముఖి నదీతీరం నందు ఏటి పండుగలు ఘనంగా నిర్వహించాలని స్థానిక శాసనసభ్యులు సంజీవయ్య గట్టితలంపుతో ఉన్నట్టు తెలుస్తుంది.సంక్రాంతి పర్వదినం అనంతరం కనుమపండుగ, ముక్కనుమ పండుగ, ఏడాదిపండుగలు పురస్కరించుకొని సోమ,మంగళ,బుధవారాలలో నిర్వహించడానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు రాత్రింబవళ్లు తన సిబ్బందితో కలిసి శ్రమిస్తున్నారు చిన్నపిల్లకు ఆహ్లాదకరమైన వాతావరణంలో,ఆటవిడుపు కోసం వివిధరకాల. ప్రదర్శనలు ఏర్పాట్లు చేయనున్నారు. రంగులరాట్నాలు, జెయింట్ వీల్స్, మ్యాజిక్ కార్ షో,డాన్సింగ్ డాల్స్, వీడియో గేమ్స్ ట్రైన్ గేమ్ తదితర ప్రదర్శనలు చిన్నపిల్లలను అలరించనున్నాయి ఈప్రాంత మహిళలు గొబ్బెమ్మలను భక్తిశ్రద్ధలతో పూజించి, స్వర్ణముఖి నదినందు నిమజ్జనం ఈసందర్భంగా చేస్తారు. ఈప్రాంతంలో ధనవంతులు పేదలు ఒక్కటిగా జరుపుకునే పండుగ ఏటిపండుగ. తమ ఇంటివద్ద తయారుచేసిన తినుబండారాలను తీసుకుని ముసలి,పిల్ల,పెద్ద అందరూకలిసి సాయంత్రంవేళ స్వర్ణముఖి నదీతీరానికి చేరుకుంటారు.అక్కడ మీరు తెచ్చుకున్న తినుబండారాలను కుటుంబంలోని అందరూ కలిసి ఆరగిస్తారు. ఇసుకలో చిన్న పిల్లలు చిన్న పిల్లల ఆటలైన చికుచికు పుల్లా,ఉప్పుఆట, కబడ్డీ, కోకో తదితర ఆటలతో సేద తీరుతారు. గత రెండుసంవత్సరాలుగా. కరోనా మహమ్మారి కారణంగా ఏటి పండుగకు నాయుడుపేట ప్రజలు దూరమయ్యారు.స్వర్ణముఖినదిలో చెత్త, వ్యర్ధాలను శుభ్రం చేసి,నదీతీరప్రాంతమంతా మున్సిపల్ సిబ్బంది సుబ్రపరుస్తున్నారు. స్వర్ణముఖి నదిలో నీరు ప్రవహిస్తూఉంది. లోతైన నీటిలో చిన్న పిల్లలు దిగకుండా తగిన ఏర్పాటు చేయాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. సంక్రాంతి పర్వదినం తర్వాత జరిగే ఈ పండుగ కొరకు ఈ ప్రాంత ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు అనడం అతిశయోక్తి కాదు.

గృహాల మధ్య చక్కగా వీధులు ఏర్పాటు చేయండి: కమిషనర్



విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న లేఔట్ లలో నిర్మిస్తున్న గృహాల మధ్యలో చక్కగా వీధులు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. చంద్రగిరి మండలం కొత్తపల్లి లోని జగన్న లేఔట్ ను శనివారం ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాల్లో మరింత వేగం పెంచాలన్నారు. అలాగే గృహాల మధ్య వీధులు స్పష్టంగా ఉండేలా గ్రావెల్ తొలి చదును చేయాలన్నారు. లేఔట్ లో నీరు, విద్యుత్ వసతి కి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంకా ఖాళీ ఉన్న ప్రాంతంలో చదును చేసి మరింత ప్లాట్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. లు సంజయ్ కుమార్, మోహన్, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

"అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆరోగ్యం- కోవిడ్ " అనే అంశంపై అవగాహన సదస్సు

- పద్మభూషణ్ ప్రొఫెసర్ కె. శ్రీనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ ఆధ్వర్యంలో 07.01.2023వ తేది శనివారం మధ్యాహ్నం 2.00గంటల నుండి 3.30 గంటల వరకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు "అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆరోగ్యం- అనే అంశంపై సదస్సు నిర్వహించినట్లు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ బి.వెంగమ్మగారు తెలియచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ బి.వెం గమ్మ పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా లో విశిష్ట ప్రొఫెసర్ పద్మభూషణ్ డాక్టర్ కె.శ్రీనాథ్ రెడ్డి రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీధర్ బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఎస్.పి.ఎం.సి.డబ్ల్యూ ప్రిన్సిపల్ డా? శరణ్ బి సింగ్ గార్లు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా గౌరవ ప్రొఫెసర్ కె. శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చిసి ఈ సందర్భంగా మాట్లాడుతూ... కోవిడ్-19 వైద్య రంగానికి ఎన్నో సవాళ్ళు విసిరిందని, అనేక గుణపాఠాలు నేర్పిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్నాయని అయితే ప్రైమరీ హెల్త్ కేర్ పై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయ పడ్డారు. కోవిడ్ కాలంలో మరణించిన వారిలో అధికులు అధిక రక్తపోటు, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారుగా పరిశోధనల్లో తేలిందని ఈ నేపధ్యంలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో చర్యలు అవసరమని అన్నారు. వైద్య రంగానికి, వైద్య విద్యకు ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపు పెంచాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో మెడికల్ కళాశాలలు, ఏ.జి, యుజి సీట్లు పెంచినప్పటికీ నేషనల్ హెల్త్ పాలసీకి అనుగుణంగా డాక్టర్లు, నర్సులు పారామెడికల్ సిబ్బందిని నియమించాల్సిన అవసరముందన్నారు. కళాశాలల్లో ఫ్యాకల్టీ కొరత వుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కమ్యూనికబుల్, నాన్ కమ్యూనికబుల్ వ్యాధులపై అవగాహన పెంచే చర్యలు చేపట్టాల్సిన అవసర ముందని అన్నారు. దేశంలో 85% కంటే ఎక్కువ వున్న గ్రామీణ, అర్బన్ ప్రాంతాల పేద ప్రజలకు ప్రైమరీ హెల్త్ కేర్‌ను అందుబాటులో వుంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఇది శుభపరిణామం అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సల్ పబ్లిక్ హెల్త్ కేర్‌ను అభివృద్ధి పరచడం ద్వారా ఆరోగ్యసమాజ నిర్మాణం సాధ్యమౌతుందని శ్రీనాథ్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.ప్రొఫెసర్ పద్మభూషణ్ డాక్టర్ కె. శ్రీనాథ్ రెడ్డి దంపతులను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ బి.వెంగమ్మ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు, వైద్య నిపుణులు, వైద్యులు, పి.జి. వైద్య విద్యార్థులు, యం.బి.బి.ఎస్ విద్యార్థులు,నర్సింగ్ విద్యార్థులు, ఫిజియోథెరఫి విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్నిమిట్టలో స్విమ్స్ పింక్‌బస్ వైద్య శిఖరం విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య వజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి అధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, క.వి.వల్లె మండలం గర్నిమిట్ట నందు ప్రత్యేకించి మహిళల కోసం 129వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిభిరాన్ని 07.01.2028వ తేది శనివారం ఉదయం 10.00 గంటలకు పింక్‌బస్‌ను క్యాంపును ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఈ పింక్ బస్ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యం (ప్రధానాంశంగా భావించి మహిళలకు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకై మహిళా వైద్య సిబ్బందిచే నిర్వహిస్తున్న పింక్ బస్ క్యాంప్‌ను చింతల రామచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు గర్నిమిట్ట నందు నిర్వహించడం జరిగింది. ఈ పింక్ బసస్ క్యాంపును పీలేరు మాజీ శాసన సభ్యులు జి.వి. శ్రీనాథ్ రెడ్డి, ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి డైరెక్టర్ హరిష్ రెడ్డి ఈ క్యాంపును సందర్శించడం జరిగింది. కె.వి.పల్లి జడ్‌పిటిసి గజ్జల %ఎదీూరా% రెడ్డి అధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం క్యాంపు నిర్వహణకు అంగీకరించి, క్యాంపును ఏర్పాటు చేసినందుకు స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ చాన్సలర్ డాక్టర్ బి.వెంగమ్మ పింక్‌బస్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మహిళ ఆరోగ్యంగా వుండాలని క్యాన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమని స్విమ్స్‌లో అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రెడియేషన్, అంకాలజీ విభాగాలతో రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన హాస్పిటల్‌గా అందరికి వైద్య సౌకర్యాలు అందిస్తున్నదని తెలియజేశారు.ఈ పింక్ బస్ నందు మొబైల్ మోమో(గ్రఫీ, గర్భాశయ ముఖద్వార పరీక్షలు / పాప్‌స్మియర్, నోటి పరీక్షలు, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, అత్యాధునిక వ్యాధి నిర్ధారిత పరికరముల ద్వారా బ్రెస్ట్, ఓరల్ క్యావిటీ మరియు గర్భాశయ పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపు నందు 89 మంది మహిళలకు పింక్ బస్ ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, పాప్ స్మియర్, ఓరల్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, మండల బి.సి. నాయకులు ఎల్లయ్య, కె.వి.పల్లి సర్పంచ్ శీను, సర్పంచ్ రమణమ్మ, రెడ్డి వెలిశెట్టి వెంకటరమణ, స్థానిక నాయకులు మరియు స్విమ్స్ వైద్యులు డాక్టర్ శ్రీనిజ, డాక్టర్ ఆశ్రిత, డాక్టర్ పావని, డాక్టర్ దీప్తి డాక్టర్ రోహిణి,డాక్టర్ సవిత, డాక్టర్ వెంకట శృతి,డాక్టర్ ఎ.వి.చైతన్య భాను,ఫరీదబేగం, ఎ.డి.(పిఆర్) వి.రాజశేఖర్, పద్మజ, నాగభూషణమ్మ, కళ్యాణి స్విమ్స్ వైద్య సిబ్బంది, పి.ఆర్.ఓ.కార్యాలయ సిబ్బంది, ఎం.ఎస్. దబ్బా సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు దోహదం..

పేరూరు చెరువుకు.. స్వర్ణముఖి నీరు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండల పరిధిలోని పేరూరు చెరువుకు స్వర్ణ ముఖి నీటి రాకతో రాను న్న వేసవిలో పేరూరుతో పాటు చుట్టుపక్కల ఉన్న దాదాపు 12 గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య తీరినట్లేనని ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పేరూరు చెరువుకు వచ్చే స్వర్ణముఖి నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువును పరిశీలించారు. స్వర్ణముఖి నది నుంచి పేరూరు చెరువుకు వచ్చే నీటి ఆధారంగా భూగర్భ జలాలు పెరుగు తాయని ఎంపీపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో స్వర్ణముఖి నది నుంచి పేరూరు చెరువుకు నీటి మళ్లింపు ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పేరూరు చెరువు కింద దాదాపు 300 ఎకరాల్లో పంటలను రైతులు సాగుచేయనున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవ పట్లప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీపీ వెంట ఎంపీటీసీ మూలం బాబు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నను దర్శించుకున్న భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర - తిరుమల : భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ కుటుంబ సమేతంగా శని వారం తిరుమల శ్రీవారిని దర్శిం చుకున్నారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తికి టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా శ్రీవారి తీర్థప్రసాదాలు, 2023 టిటిడి క్యాలెండర్, డైరీని ఈఓ అందజేశారు.

టిటిడికి రూ.25 లక్షలు విలువైన అంబులెన్స్ విరాళం

విశాలాంధ్ర - తిరుమల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.25 లక్షలు విలువైన అంబులెన్స్ ను శని వారం టిటిడికి విరాళంగా అంద జేసింది. ముందుగా శ్రీవారి ఆల యం ఎదుట అంబులెన్స్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాంకు ఛైర్మన్ దినేష్ కుమార్ ఖార అంబులెన్స్ తాళాలను టిటిడి ఈఓ ఎవి. ధర్మారెడ్డికి అందజేశారు. స్విమ్స్ ఆసుపత్రిలో ఈ అంబులెన్స్ ను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో నరసింహ కిషోర్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, డిఐ జానకిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సమిష్టిగా పరిష్కరించుకోవాలి

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు

విశాలాంధ్ర - గూడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వసుదైక కుటుంబం లాంటిదని, చిన్న చిన్న సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకొని రాబోయే ఎన్నికల్లో మరలా జగన్మో హన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని వైసీపీ మూడు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసుల రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంతో మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు వెళ్లి తెలియజేస్తారని, నియోజకవర్గంలో నాయకులకు సమస్యలమైనా ఉంటే చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని సూ చించారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా పై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని, తిరుపతి జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో సొంత నియోజకవర్గం గూడూరులో అత్యధిక మెజారిటీ రావాలని కోరారు. నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ వైఎఆర్ కాంగ్రెస్ పార్టీకి గూడూరు నియోజకవర్గం కంచుకోట అన్నారు. తరచుగా నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వ హిస్తామని తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలురూపుమాపేందుకుముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా లక్ష కోట్లకు పైగా నేరుగా వారి అకౌంట్లో జమ చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి చేసుకోవాలని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కొడవలూరుధనుంజయరెడ్డి, రవిచంద్రా రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మేరిగ మురళీధర్, బత్తిని విజయ్ కుమార్, బొ మ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి,జెడ్పిటిసియామిని, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కోడూరు కల్పలత, యారం మంజుల, కోడూరు మీరారెడ్డి ,ఎండీ.మగ్దూమ్‌మొహిద్దీన్,నియోజకవర్గపరిధిలోనిఅన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థిని దేవిశ్రీకి ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఉపకార వేతనం

- చెక్కును అందజేసిన ఎంపీపీ మోహిత్ రెడ్డి



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని దేవిశ్రీ కి ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ అందజేసిన ఉపకార వేతనం చెక్కును ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దేవిశ్రీ తల్లిదండ్రులతో కలిసి చెక్కును అందుకున్నారు. ఉపకార వేతనం కు అర్హత సాధించిన దేవీశ్రీని ఎంపీపీ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వ ల భవిష్యత్తు కోసం అమ్మ ఒడి, విద్యా కానుక వంటి పథకాలను అమలు చేస్తోందని ఎంపీపీ పేర్కొన్నారు. అలాగే నాడు - నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారని వెల్లడించారు. విద్యా ర్థుల ఉన్నతికి ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఉపకార వేతనం అందించడం పట్ల అభినందనలు తెలియజేశారు. తల్లి గృహిణిగా, తండ్రి ఆటో డ్రైవర్ గా కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా.. ఈ ఉపకార వేతన సహకారంతో చదువులో గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట నారాయణ, ఏఓ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళకు కుట్టుమిషన్ పంపిణీ

విశాలాంధ్ర గూడూరు : గూడూరు ప్రగతి కార్యాలయంలో శనివారం అశోక్ నగర్ లోని నిరుపేద మహిళకు కుట్టు మిషన్ ను శ్రీ కృష్ణా సేవా సమితి అధ్య క్షులు, సౌత్ సెంట్రల్ రైల్వే విజ యవాడ రైల్వే డివిజన్ డీఆర్ యూసీసీ సభ్యులు డాక్టర్ మ యూరి శ్యామ్ యాదవ్ సహ కారంతో అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వేమారెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, రాము, పిల్లిల శీను, ఆక్వా రమేష్, కృష్ణా రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహ విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్ తమ వైద్య ఆరోగ్య సిబ్బందితో కలసి ఇక్కడ పరీక్షలు చేశారు. వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం, తొట్టంబేడు, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం 1,2 లను సందర్శించి బాలికల ఆరోగ్య పరిస్థితులను చూసి చిరు వ్యాధులకు చికిత్సలు అందించారు. జలుబు, దగ్గుకు చికిత్సలు చేశారు. పరిశుభ్రత ఆవశ్యకతను, దోమల వ్యాధులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి హెల్త్ సూపర్వైజర్ కామరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు విజయకుమారి, హేమలత, ఎఎన్ఎంలు సుధ, డిల్లీ రాణి, ఎంఎల్ హెచ్ పీలు లిఖిత్ కుమార్, ఇందుప్రియ పాల్గొన్నారు.

స్మశానవాటికలను పరిశుభ్రంగా ఉంచండి

- కమిషనర్ అనుపమ అంజలి



విశాలాంధ్ర - తిరుపతి : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో గల స్మశానవాటికల్లో పారిశుద్ధ్య పనులు చేసి పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 39వ వార్డులో గల వివేకానంద కూడలి, జర్నలిస్ట్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, మారుతి నగర్ లో పారిశుద్ధ్య పనులను శనివారం ఆరోగ్యశాఖ సిబ్బందితో కలసి కమిషనర్ పరిశీలించారు.చెన్నారెడ్డి కాలనీలోని కొనేరును పరిశీలించి కొనేరును శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. కోనేరు చుట్టూ పూల మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. చెత్త తీసుకెళ్లే వాహనం ప్రతి రోజు వస్తోందా కాలువలు శుభ్రం చేస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమయానికి వస్తున్నారని చెప్పారు. అనంతరం పక్కనే ఉన్న శ్మశాన వాటికను పరిశీలించారు. అంతా చెత్త నిండి ఉండడంతో స్మశానవాటికల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన దహనక్రియల వాటికను ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, సానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

జల్లి కట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఏ గ్రామంలో కూడా జల్లికట్టు నిర్వహించకూడదని బైరెడ్డిపల్లి ఎస్సై నరసింహులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని నెల్లిపట్ల గ్రామంలోని పెద్ద మనుషులు సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో జల్లికట్టు గాని, కోడిపందాలు గానీ జూదాలు కానీ ఏమి నిర్వహించకూడదనిఅవగాహన కల్పించారు.ఎవరైనా నిర్వ హించినట్లయితేవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అనిముందుగా హెచ్చరించారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

నవరత్నాలతోనే గ్రామాలు సుభిక్షం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శనివారం మొండి వెంగనపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అవసరము ఉన్నటువంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ,అర్హులకు సక్రమంగా అందజేయడం వంటి వాటిపై పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడానికి గడపగడపకు మన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత ,ఎంపీపీ నాగరాణి ,జడ్పిటిసి సభ్యులు సుకుమార్ ,వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, పేట ధనంజయ రెడ్డి, బండి హేమ సుందర్ రెడ్డి, కామసాని పద్మాపరెడ్డి, మేలుపాటి పురుషోత్తం, ఎంపీడీవో సుధాకర్ రావు, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఏపీఓ ఇందు ,ఎపిఎం కవిత ,ఏఈ లు మురళి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభాలకు సిద్ధమైన పలు అభివృద్ధి పనులు

-9న డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభం



విశాలాంధ్ర - కార్వేటినగరం: మండలంలోని ఆర్కేవీబీపేట, కేశవకుప్పం పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రారంబానికి ముస్తాబు ఆర్కేవీబీ పేట పంచాయతీలో ఇందిరా కాలనీలో ఆర్వోప్లాంట్, అలాగే ఆర్కేవీబీపేట నందు రూ.15 లక్షలతో నూత నంగా నిర్మాణం చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు, రాజుల కండిగలో ఆర్వోప్లాంటు ప్రారంభానికి సిద్దంగా ఉంది. అదే విధంగా రూ.40 లక్షలతో నిర్మాణం చేపట్టే మిని స్కంధపుష్కరిణీ పనులకు భూమి పూజ. అలాగే ఎంఎం. విలాసం గ్రామంలో 15 లక్షలతో నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనాన్ని 12 గంటలకు ప్రారంభించడం జరుగుతుంది. ఒంటి గంటకు మునిరెడ్డి కండి దళిత వాడలో ఆర్వోప్లాంట్, కేశవకుప్పం పంచాయతీలలో జీలావారి కండ్రిగ గ్రామంలో ఆర్వోప్లాంట్ సుమారు కోటి రూపాయలతో నిర్మాణాలు చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి హాజరై ఎంపీపీ లతతో కలసి ప్రారంభించడం జరుగుతుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు పరుగులు తీస్తుండడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికు నాయకులు ప్రారంబానికి సిద్ధమైన భవనాలను ముస్తాబు చేస్తున్నారు.

అంగన్వాడీ,ఆశాలకు పేస్ రికగ్నైజేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి జీతాలు పెంచాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - నగిరి: నగిరి లో స్కీం వర్కర్స్ ఆశ అంగన్వాడీ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయింది మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో జీతాలు పెంచడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నది. ఈరోజు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు అనేక యాప్ డౌన్లోడ్ చేసి ఉదయం నుంచి రాత్రి 12 వరకు కూడా పనులు చేసుకునే పరిస్థితుల్లో మహిళా కార్మికులు ఉన్నారు, సర్వర్లు పనిచేయకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సరి సమానంగా ఫేస్ రికగ్నైజేషన్ అమలపరచాలనుకోవడం మహిళా కార్మికులను మోసం చేయడమే అవుతుంది. ఉదయం 9:00 నుంచి సాయంత్రం నాలుగు గంటలకు టైం లో ఫేస్ రికగ్నైజేషన్ పెట్టాలన్న ఫీల్డ్ పైన గ్రామాల పైన ఎళ్లితే వాళ్లు ఏ విధంగా పెట్టగలుగుతారు. ఇప్పటికే అనేక పనుల్లో భాగస్వాములైన పనులు చేస్తున్నప్పటికీ వాలకి కనీస వేతనాలు అమలు పరచడంలో ప్రభుత్వం మహిళా కార్మికులను వంచిస్తున్నది, వీళ్ల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలుపరిచిన తరువాత ఈ సిస్టం తేవాలని ఏఐటీయూసీ గా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలతో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారుఅనంతరం అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తూ అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు వాయిస్తున్న సూర్య ప్రభా గారు పదవి విరమణ పొందిన సందర్భంగా నగరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏఐటిసి పట్టణ నాయకులు వే లన్ భాష, రాజేంద్రన్ శేఖర్ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు మునియమ్మ కస్తూరి శాంత యూనియన్ నాయకులు రూప నగోమి ఉషారాణి రుక్మిణి దండమ్మ మృగమ్మ ఏసుదాసు దశరథ దేశప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య వార్షిక ప్రణాళిక తయారు పై శిక్షణ

- ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మండలంలో పనిచేసే ప్రధానోపాధ్యాయులకు 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన విద్యా వార్షిక ప్రణాళిక మరియు హేబిటేషన్ వార్షిక ప్రణాళిక తయారీ చేయాలని ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యా వార్షిక ప్రణాళిక పై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలు శాంతా కుమారి, ఏకాంబరం మరియు కిషోర్ దీనిపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటిఎస్ ఇంటి పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: మండల పరిధిలోని కేఎం కండ్రిగ గ్రామపంచాయతీలోని లబ్ధిదారులకు ఓ టి ఎస్ ఇంటి పట్టాలను శనివారం పంపిణీ చేశారు. గతంలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేస్తున్న లబ్ధిదారులకు సర్పంచ్ ప్రవల్లిక భూపతి, ఉప సర్పంచ్ కుట్టి ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ ఈశ్వరయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో "హు హెల్ప్ అజ్"

- వివిధ వృత్తుల వేషధారణలో అలరించిన చిన్నారులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ఎంజి స్ట్రీట్ నందు గల ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో "హు హెల్ప్ అజ్" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ భారత దేశానికి సేవలందిస్తున్న వివిధ వృత్తుల వేషధారణలు ధరించి అలరించారు. ఒక్కొక్క విద్యార్థి వారు ధరించిన వృత్తికి అనుగుణంగా మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మన సమాజంలో అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, స్వేచ్ఛగా ఉండాలంటే ఎవరి వృత్తిని వారు సక్రమంగా నిర్వహించాలని, దేశానికి సేవ చేస్తున్న వారందరి గొప్పతనాన్ని గూర్చి తెలియజేశారు. విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

42 మందికి కారుణ్య నియామకాలు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తూ నియామక పత్రాలను కలెక్టర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకుటుంబసభ్యుల పేర్లు నిలబడేలా వృత్తికి గౌరవంతీసుకువచ్చే విధంగా విధులు నిర్వ హిం చాలని చూయించారు . గతంలో రవాణా సంస్థలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులలు 42 మంది కి నియామక పత్రాలను అందించారు. వీరిలో వీఆ ర్వో గ్రేడ్2, 11మందికి, గ్రామ సర్వేయర్లుగా ఇద్దరు, సభార్డినేట్లు 13 మందికి, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లుగా 8 మంది , పంచాయతీ కార్యదర్శులుగా ఎనిమిది మందికి నియామకపు ఉత్తర్వు లను జిల్లాకలెక్టర్ అందించారు.ఈ సందర్భంగా నియామకపు ఉత్తర్వులు అందుకున్న వారు హర్షం వ్యక్తం చేశారు.

విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హరి నారాయణ హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందిం చేందుకు అనేక చర్యలుచేపడుతున్నదని ఈ సేవలను ప్రజలకు సకాలం లో అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ పనిచేయాల్సిన అవ సరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రోగ్య పరిరక్షణలో భాగంగా వైద్య సేవ లను విస్తృతం చేసేందుకు అనేక సంస్క రణలను చేపట్టిందని ఈ సంస్కరణలన్నిం టినీ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చేసే అంశంలోడాక్టర్లు,ఆశా, ఏఎన్ఎం అంగన్వాడి వర్కర్, ఇలా ప్రతి ఒక్కరు కీలక పాత్ర పోషించాలన్నారు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ విధులను మరింత బాధ్యతగా నిర్వర్తించడం ద్వారా ప్రసూతి మర ణాలను నివారించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రసూతి మరణాలు జరగ కుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బం ది కృషి చేయాలన్నారు.చిత్తూరు జిల్లా ప్రధా న ఆస్పత్రిలో పీడియాట్రిక్ వార్డులో వెంటిలేటర్లు లేదనే విషయం సమావేశం లో కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఈ వార్డు నందు వెం టి లేటర్ల ఏర్పాటు చేయాలని డి సి హెచ్ ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డా.ప్రకాశం డి సి హెచ్ ఎస్ డా.నా యక్,డి ఐ ఓ డా. రవి రాజు,డి పి ఎం ఓ డా.శ్రీనివాస రావు సంబంధిత మెడికల్ ఆఫీసర్ లు,సంబం ధిత సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షునిగా కారణం గిరిబాబు

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఐ.యస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థ శ్రీ కళావేదిక కత్తి మండి ప్రతాప్, చిత్తూరు జిల్లా కార్యవర్గాని రాష్ట్ర అధ్యక్షులు గుత్త హరి సర్వోత్తమ నాయుడు సూచనల మేరకు ఆమోదించి నియమించారు. శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా కార్వేటినగరం మండలం గంగమంబపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అలాగే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులుగా కారణం గిరిబాబు ను నియమించి నియామక పత్రం అందజేశారు . ప్రధాన కార్యదర్శిగా కారణం వెంకటేష్, మహిళా ప్రధాన కార్యదర్శిగా విమల, కార్యవర్గ సభ్యులుగా నియమించడం పట్ల జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, ఈశ్వరి వర్షం ప్రకటించారు. ఎంఈఓ విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు .

ధార్మికతను పక్కన పెడుతున్న ధర్మకర్తల మండలి

టిటిడిలో వ్యాపార ధోరణి తగదు

-తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రపంచం లోనే ప్రముఖ హిందూ దేవాలయంగా భక్తుల చేత పవిత్ర పూజలు అందుకుంటూ, భక్తుల పాలిట కొంగు బంగారంగా, కలియుగ దైవంగా కొలవబడుతూ తిరుమలలో వెలసి యున్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి తీసుకుంటున్న నిర్ణయాలు ధార్మికతను పక్కన పెట్టి వ్యాపార ధోరణిని పెంచుకుంటూ పోతుండటం భక్తులకు తీవ్ర విచారాన్ని కలిగించిందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మొక్కులు తీర్చుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు విడిది, భోజన వసతిని అందుబాటు ధరలలో ఏర్పాటు చేయడం తమ ప్రథమ ప్రాధాన్యతగా సేవలు అందించాల్సిన టిటిడి వంటి ధార్మిక సంస్థలు వసతి సౌకర్యాలు సామాన్య భక్తులకు అందనంత ఎత్తులో ధరలను పెంచడం తగదని హితవు పలికారు. 150-200 ఉన్నటువంటి రూముల అద్దెను అమాంతం పది రెట్లు పెంచి 1500-2000 లు చేసి వెంకన్న దర్శనం చేసుకోవడానికి తిరుమలకు వచ్చే సామాన్య భక్తులకు వసతి సౌకర్యం లేకుండా చేయడం ధర్మ విరుద్ధమని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో గల హిందూ దేవాలయాలలో, ధార్మిక సంస్థలలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగి, ధర్మం స్థానాన్ని లాభం ఆక్రమించిందని ఉమేష్ ఆరోపించారు. సేవే పరమావధిగా వ్యవహరించాల్సిన టిటిడి 'పెట్టుబడి-లాభం' అనే సిద్ధాంతం ప్రకారం కార్యకలాపాలు నిర్వహించడం మానుకొని భోజన, విడిది సౌకర్యాలను సామాన్య భక్తులకు అందుబాటు ధరలలో ఉండే విధంగా చర్యలు తీసుకొని, పెంచిన రూముల అద్దెలను తగ్గించాలని ఉమేష్ డిమాండ్ చేశారు.

రాస్‌చే మహిళలకు బ్యూటీషియన్‌పై శిక్షణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం ఆదేశాల మేరకు రాస్-జన్ శిక్షణ్ సంస్థాన్, తిరుపతి వారి ఆధ్వర్యంలో కొత్తపేట, శ్రీకాళహస్తి పట్టణంలోని 40 మంది మహిళలకు బ్యూటీషన్ నందు 4 నెలల శిక్షణా కార్యక్రమంను శనిశారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యూటీషన్ నేర్చుకోవడానికి వచ్చిన మహిళలకు ఉచితంగా బ్యూటీషన్‌కు సంబంధించిన ముడిసరుకును అందించారు. జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎమ్.హరిబాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకొని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వృత్తి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానే ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకాకుండా జన్ శిక్షణ్ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతివృత్తులుపై శిక్షణ తీసుకో వాలని కోరారు. రాస్ నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల గురించి తెలియజేసి ప్రతి మహిళ చేతివృ త్తులతో బాటు పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ప్రసూన, యువతి ప్రియ, రాస్ సిబ్బంది, 35 మంది మహిళలు పాల్గొన్నారు.

నేడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని బృందమ్మ కాలనీలో ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆసుపత్రి సంయుక్తంగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అనుభవజ్ఞులైన గుండె, ఎముకలు, చిన్నపిల్లలు, జనరల్ మెడిసిన్ విభాగం వైద్యులు శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. బృందమ్మ కాలనీవాసులతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందాలని కోరారు.

పి ఆర్ సి,డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలి

పలమనేరు - విశాలాంధ్ర: 11వ పిఆర్సి కి సంబంధించిన బకాయిలు డిఏ బకాయిలు వెంటనే విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్థిక సమస్యలతో విశ్రాంత ఉద్యోగులు సతమతమవుతున్నారని అనేక బకాయిలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జీతాలు కూడా ఒకటవ తేదీ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరోనా థర్డ్ వేవ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయుటకు సభ్యులు సహకరించాలని తెలిపారు.అనంతరం వెంకటకృష్ణ ఉపాధ్యక్షులు గురుమూర్తి, రత్నారెడ్డి దొరస్వామి, కృష్ణమూర్తి, మాట్లాడుతూ... గత 40 సంవత్సరాల గా ప్రభుత్వ ఉద్యోగులు ఎంత ఇబ్బందులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించాలి

- జనవిజ్ఞాన వేధిక వ్యవస్థాపకులు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం:భావి భారత పౌరులైన నేటి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించి విజ్ఞానా సమాజాన్ని నిర్మించాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉందని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఆడి టోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడం ద్వారా తెలుసుకో వాలనే తపన పెరుగుతుందని తద్వారా శాస్త్రీయతను పెపొందించవచ్చన్నారు. సామాజిక శాస్త్రీయ వైఖరిలే కారణమని ఉదాహరించారు. రానున్న రోజుల్లో. కాబోవు ఉపాధ్యాయులుగా నవ విజ్ఞాన సమాజ నిర్మాణం మీచేతుల్లో ఉందని వివరించారు. తరగతి గదిని బోధనానుకూలంగా మార్చుకోవడం, విద్యార్థులకు పుస్తక పాఠాలే కాకుండా జీవిత పాఠశాలను, మెళుకువలను నేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బెంగల్ రాజు, ఆదర్శ పాఠశాఖ హెచ్ఎం గాజుల నాగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీక ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి,డైట్ అధ్యాపకులు ప్రబాకర్, వెంకటం'మణ, శ్రీనివాసులురెడ్డి నిర్మల. సునీత, అనిత, వరలక్ష్మి, సూపరింటెండెంట్- కృపావతి ఛాత్రోపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేధిక వ్యవస్థాపకులు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి

పాఠశాలల విద్య వార్షిక ప్రణాళికను సమగ్రంగా రూపొందించాలి

- ఎంఈఓ సిద్ధరామయ్య

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పాఠశాలల 2023-2024 విద్య వార్షిక ప్రణాళిక, హ్యాబిటేషన్ వార్షిక ప్రణాళికను సమగ్రంగా రూపొందించాలని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు.పులిచెర్ల మండల విద్యాశాఖ కార్యాలయంలో లో శనివారం వార్షిక ప్రణాళిక, హ్యాబిటేషన్ ప్రణాళిక పై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన అభివృద్ధి పనులు విద్యార్థులనమోదు బడి ఈడు పిల్లల వివరాల పై తగు సూచనలు చేసి తదితర వాటిని సమగ్రంగా సేకరించి నివేదిక రూపొందించాలని అన్నారు. వార్షిక ప్రణాళికప్రకారం ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం జరుగుతుందని అన్నారు .వార్షిక ప్రణాళిక తయారీపై పలు సూచనలు చేశారు .ఈ సమావేశంలో హెచ్ఎం, సీఆర్పీలు పాల్గొన్నారు.

నేడు గ్రూప్ వన్ పరీక్షలు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఆదివారం గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షలకు2192 మంది అభ్యర్థులు హాజరు కానుండగా ఇందుకోసం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం మధ్యాహ్నం రెండు పూటలజరిగే పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఈ పరీక్షలో ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు తోపాటు ఈ పరీక్షలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించారు.

ఆరోగ్య విద్య పై అవగాహన

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ నందు డాక్టర్ విజయ్ చందర్ పిల్లలకి గర్భవ తులు, బాలింతలకి శనివారం ఆరోగ్య పరీక్షలు జరిపినారు.ఆరోగ్య విద్య బోధిస్తూ గర్భవ తులు పోషకా హారం తినాలి వ్యక్తిగత శుభ్రత పాటించాలని ప్రతినెల డాక్టర్ చెకప్ లు చేసుకోవాలని తెలిపారు. తల్లిపాలు ప్రాముఖ్యత వ్యాధి నిరోధక టీకాలు కుటుంబ నియంత్రణ గురించి, కోవిడ్ నిబంధనలు పాటించాలని సీజనల్ వ్యాధుల నివారణ కొరకు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు

జీవితంలో విద్యార్థి దశ ఎంతో విలువైనది : డి.ఎస్.పి. రామచంద్ర

విశాలాంధ్ర - రేణిగుంట : జీవితంలో ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో విలువైనదని రేణిగుంట డి.ఎస్.పి. రామచంద్ర తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడీ - తిరుపతి రహదారి లో వున్న శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రేణిగుంట డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ.రామచంద్ర హాజరై విద్యార్థి దశ ఎంతో విలువైనది అని ఈ దశ లోనే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఒక ప్రణాళిక రూపొందించుకొని తమ భవిష్యత్ కు దిశ నిర్దేశం చేసుకోవాలని తెలిపారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఈ విధంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలకడం ఒక సంస్కృతి అని కొనియాడారు. రామిరెడ్డి విద్యాసంస్థల్లో చదువుకున్న వాళ్ళు ఎన్నో ఉన్నతమైన స్థానాల్లో వున్నారు అని, మా పోలీస్ డిపార్ట్మెంట్ లో కూడా వున్నారని, ఇంత మంది విద్యార్థులను మన దేశానికి అందిస్తున్న కళాశాల యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్స్‌లో చేరు విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే తమ భవిష్యత్ కు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని, భారతదేశంలో ఇంజనీరింగ్ విద్యని అభ్యసించి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో బహుళజాతి కంపెనీల లో పనిచేస్తున్న వాళ్ళని ఆదర్శం గా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్ళాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి మరియు మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల లో ఉన్న అన్ని విధమైన వనరులను ఉపయోగించుకొని ప్రాంగణ ఎంపికలకు కావాల్సిన శిక్షణ ను కళాశాల లో కల్పిస్తున్నామని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అందరూ కళాశాలలోనే ఉద్యోగ అవకాశం పొందాలని తెలియచేసారు.

రొంపిచర్లలో ఉద్రిక్త

టిడిపి, వైసీపీ కార్యకర్తల పరస్పర దాడి

ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు - భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర - రొంపిచెర్ల: మండల కేంద్రమైన రొంపిచెర్ల లో శనివారం రాత్రి ఉద్రిక్తత చోటు చేసుకుంది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఐదు రోజుల క్రితం సోమలలో జరిగిన టిడిపి వర్గీయులుఘర్షణకు నిరసనగా అదే రోజు సాయంత్రం రొంపిచెర్ల క్రాస్ లోతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఏర్పాటుచేసిన బ్యానర్లను చింపివేయడంతో అప్పుడు కొంచెం గొడవలు జరిగాయి. దీంతో అప్పటినుంచి ఇరువర్గాల బ్యానర్లను చించుకుంటున్నారు .అలాగే రొంపిచెర్ల సర్కిల్లో శనివారం ఉదయం ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో సాయంత్రం ఇరువర్గాలు రొంపిచెర్ల సర్కిల్లో చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రొంపిచెర్ల ఎస్సై శ్రీనివాస్ బందోబస్తుతో ఇరువర్గాలను చెదరగొట్టారు. అయితే టిడిపి కార్యకర్తలు బీరుబాటల్లు ,రాళ్లతో దాడి చేశారు.దీంతో శనివారం ఇరువర్గాలు కేకలు వేసుకుని దాడి చేసుకున్నారు. ఈ దాడుల్లో పలువురు గాయపడ్డారు. ప్రజలు ఒక్కసారిగా భయాందోళన గురయ్యారు. వీధులలో ఉన్న ప్రజలు ప్రాణాలతో పరుగులు తీశారు. కొంత సేపటికి కల్లూరు,భాకరాపేట, వీలేరు ,ఎర్రవారి పాలెం, పోలీసు లు స్టేషన్లో నుంచి రొంపిచర్లకు చేరు కొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అయితే అన్ని గ్రామాల కు ఈ విషయం తెలియడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి వైఎస్ఆర్సిపి,కార్యకర్తలు రొంపిచెర్లకు చేరుకున్నారు. పజులు పేటలో, టిడిపి కార్యకర్తలు, పెద్ద మసీదు వీధి,లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, మోహరించి ఉన్నారు .ఏమి జరుగుతుందో దిక్కు తోచని స్థితిలో ప్రజలు ప్రాణాలు చేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. ఉనికి కోసమే టిడిపి పొట్లు జడ్పిటిసి రెడ్డి మండలంలో ఉనికి కోసమే తెలుగుదేశం పార్టీ ఘర్షణలకు పాల్పడుతున్నారని జడ్పిటిసి రెడ్డి, విషయం తెలుసుకున్న జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి రొంపిచర్లకు చేరుకొని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.టిడిపి కార్యకర్తలు వునికికోసం దాడులు చేస్తున్నారని ఎవరో భయపడాల్సిన అవసరం లేదన్నారు కార్యకర్తలు సమన్వ వయం పాటించాలని సూచించారు. కార్యకర్తలు అండగా ఉంటామని తెలిపారు.

డ్రైనేజ్ సమస్యని తక్షణమే పరిష్కారం చేయాలి

- సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్

ముఠికి నీరులో చెట్లు నాటిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర -తిరుపతి : మురికి కూపంలా మారిన ద్వారకా నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈరోజు సాయంత్రం మూడు గంటలకి ద్వారకా నగర్ గీతాంజలి స్కూల్ వద్ద డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో వినూతనంగా మురికి నీరులో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి నగరానికి స్మార్ట్ సిటీ నిధులు కోట్లాది రూపాయలు ఉన్న డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయడంలో తిరపతి కార్పొరేషన్ అధికారులు విఫలం అయ్యారని వాపోయారు. తిరుపతి శాసనసభ్యులు గడపగడప కార్యక్రమంలో దేవత నగర్ లో పర్యటన చేసి డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం చేస్తామని ప్రజలను నమ్మించి సమస్య పరిష్కారం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ద్వారకానగర్‌లో రెండు సంవత్సరాలగా డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు అనారోగ్యానికి గురై లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గీతాంజలి స్కూల్లో 600 మందికి పైగా విద్యార్థులు డ్రైనే సమస్య వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలపారు. స్థానిక కార్పొరేటర్ ఎన్నికలలో గెలిచినప్పుడు నుండి ప్రజలకు కనపడకుండా ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా ఉన్నా లేనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి 175 సీట్లతో వస్తామని ప్రతిరోజు ప్రచారానికి పరిమితమయ్యారు తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలం కావడం జరిగిందని అన్నారు. తిరుపతి నగరంలో డ్రైనేజీ సమస్యలతో ప్రజలందరూ అనేక ఇబ్బందులు గురవుతున్నారని పరిష్కారం చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ద్వారకా నగర్ లో డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయకపోతే ఈనెల తొమ్మిదవ తేదీ సోమవారం పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా, మంజులమ్మ ,రత్నమ్మ, ఎండి రవి, ఎన్ శివ ,కేవై రాజా, నాగరాజు, ఉదయ్ కుమార్, రామచంద్రయ్య, ప్రమీల, హెూంరాజు, ఆర్ఎస్కే మూర్తి, తేజ ,సుబ్బు స్థానికులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిద్దాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి రూరల్: ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలను ప్రోత్సహించాలని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ అన్నారు. శ్రీకాళహస్తి మండలం బీవీపురం, ముచ్చువోలు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలలో శనివారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో క్రై బెంగళూరు వారి సహకారంతో మండల కో-ఆర్డినేటర్ రామచంద్ర క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక వికాసాలను పెంపొందించే క్రమంలో భాగంగా ఈ వితరణ చేపట్టడం జరిగిందన్నారు. చదువును ప్రోత్సహించినట్టుగానే పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించాలన్నారు. పిల్లల శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసా నికి కూడా క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల ప్రాముఖ్యాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ గురునాథం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోపి, వెంకట రమేష్, ప్రగతి సిబ్బంది శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవాస ప్రాంతా అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా ఉండాలి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు 2023 - 24 సంవత్సరానికి సంబ ంధించి పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికను సంపూర్ణంగా సమగ్రంగా తయారు చేయాలని తిరుపతి విద్యాశాఖ అధికారి శ్రీ డాక్టర్ వి శేఖర్ నేడు పుత్తూరులోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యా యుల సమావేశంలోప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చారు ప్రధానో పాధ్యా యులు ఇచ్చే సమాచారానికి అనుగుణంగానే భవిష్యత్తులో నిధులు కేటా యింపు ఉంటుందని ఆయన తెలియజేశారు దానితోపాటు మండల పరిధిలోని పాఠశాలల యందు బడి బయట పిల్లల వివరాలు సేకరించి వారిని బడిలోకి తీసుకొచ్చే బాధ్యతను సీఆర్పీలు తీసుకోవాలని కోరారు వీరితోపాటు సమావేశ ంలో పాల్గొన్న సమగ్ర శిక్ష సీఎంవో సురేష్ ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞా నాన్ని అభివృద్ధి పరచుకోవాలని కోరారు ఆ తరువాత మండల విద్యాశాఖ అధికారి శ్రీ వి తిరుమల రాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మరియు ఆవాస ప్రాంత ప్రణాళికలను ఉపాధ్యాయులు గడువులోగా పూర్తిచేసి కార్యాలయానికి సమర్పించాలని కోరారు ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలనుఉపాధ్యాయు లకు వివరించారు విద్యాపరమైన అంశాలైన పరీక్షలు దిద్దుబాటు వర్క్ బుక్స్ లాంటివి విధిగా పాటించాలని ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - గూడూరు : ఖుద్దూసి మసీదు కూల్చివేయకుండా చర్యలు తీసుకున్న ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషకు గూడూరు వైసీపీ మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గూడూరులోని నూర్ మసీదు ఎదుట విలేకరుల సమావేశంలో వైసీపీ మైనారిటీ నాయకులు ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్, షేక్.కాలేషా, షేక్. షబ్బీర్ తదితరులు మాట్లాడారు. కొం తకాలం క్రితం చిత్తూరు జిల్లా పుత్తూరులో రైల్వే శాఖ ఖుద్దూసి మసీదు కూల్చి వేతకు ఆదేశాలిచ్చిందన్నారు. దీంతో ఆ ప్రాంత వాసులు అడ్డుకున్నారన్నారు. అయితే రైల్వే శాఖ అధికారులు మసీదు, పరిసర ప్రాంతాలను కూలదోసేందుకు నోటీ సులు జారీ చేశారన్నారు. దీంతో స్థానికులు ఈ విషయాన్ని స్థానిక వైసీపీ మైనా రిటీ సెల్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాదరి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ వీ. ఖాదర్ బాష దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఆయన వెంటనే స్పందించి మంత్రి రోజా, ఎంపీలు మద్దిల గురుమూర్తి, రెడ్డప్పల దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఎంపీ లిద్దరూ పార్లమెంటులో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి మసీదు కూల్చివేతను అడ్డు కున్నారన్నారు. అలాగే మంత్రి రోజా ఈ విషయాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం తరపున హైకోర్టును ఆశ్రయించగా సున్ని తమైన సమస్యలపై రైల్వే శాఖ కఠినంగా వ్యవహరించకూడదని చెప్పడంతో మసీ దు, పరిసర ప్రాంతాల కూల్చివేతకు బ్రేక్ పడిందన్నారు. మసీదు కూల్చివేత నిలిపివేతకు సహకరించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాష, సీఎం జగన్, మంత్రి రోజా, ఎంపీలు గురుమూర్తి, రెడ్డప్పలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రెండ వసారి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషకు రాష్ట్ర మైనారిటీల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మగ్ధూమ్, కాలేషా, షబ్బీర్, బాబు, యస్థాని, కరిముల్లా, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జల్లికటుకు అనుమతి లేదు

సాంప్రదాయం అనవాయితీ ముసుగులో సమస్యలు సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం

సంక్రాంతి పండుగను సాంప్రదాయంగా సుఖ సంతోషాలతో జరుపుకుందాం: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : సాంప్రదాయాలకు నిబంధనలు లేదు కానీ జల్లి కట్టు ఆన వాయితీల పేరుతో మూగ జీవులను హింసించడం నేరం గ్రామాలలో జల్లికట్టు నిర్వహించడానికి ఎలాంటి అనుమతి లేదు అనుకోని సంఘటనలు ఏదైనా జరిగితే జల్లికట్టు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలి. జల్లికట్టు నిర్వహించే గ్రామాలలో ఇప్పటికే కౌన్సిలింగ్ ఇవ్వడంతో తో పాటు నోటీ సులు కూడా జారీ చేసి ఉన్నాం. ఆదేశాలను లెక్కచేయకుండా నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో జరిగే జల్లికట్టు గురించి కూడా ఆరా తీస్తున్నాం మన్నారు.జిల్లా ఎస్పీ పీ. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయం, జల్లికట్టు ఉత్సవం అనే పేరుతో మూగ జీవులను హింసించడం నేరం పశువులను నిలువరించే క్రమంలో వాటి కొమ్ములు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే పశువులు భయభ్రాంతులకు గురై జన సమూహం మీద దాడి చేసే ఆస్కారం తోపాటు తొక్కిసలాట జరిగే ప్రమాదం కూడా ఉందని ముఖ్యంగా నేడు అది ఒక ఆటవిడుపు గా కాకుండా వ్యాపార కేంద్రంగా మారే అవకాశం తో పాటు ప్రమాదం కూడా ఉంది సంతోషంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాల్సిన పండుగను హింసాత్మకంగా మార్చకుండా భావిత రాలకు ఆదర్శంగా ఉండాలన్నారు. జల్లి కట్టు సమయంలో అనుకొని ఘటనలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంద ర్భాలు కూడా అనేకంగా ఉన్నాయి.కావున ఉల్లాసంగా జరుపుకునే క్రీడను అపాయ కరంగా మార్చకూడదు ఎవరికైనా అపా యం జరిగితే లేదా ప్రత్యక్షంగా గాని పరో క్షంగా గాని సహకరించిన పశువులు ఉన్న యజమానులకు అలాగే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలను తీసుకుం టామన్నారు. జిల్లా వ్యాప్తంగా జల్లికట్టు జరుగు గ్రామాలలో నోటీసు లతో పాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహించి భద్రతాపరమైన అన్ని చర్యలపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామ న్నారు.ఇటీవల జల్లికట్టు ఒక చోట నిర్వహించినందున అక్కడ ప్రజలకు కొంతమందికి గాయాలవడం జరిగిందని వెంటనే వారిని ఆసుపత్రికి తరలించి నిర్వాహకులపై కేసు నమోదు కూడా చేశామన్నారు ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధి కారులకు ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింద న్నారు. కరోనా కూడా ప్రస్తుతం మెల్లమెల్లగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా అందరి శ్రేయస్సు కోరి నిబంధనలను పాటిస్తూ సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ.పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ అన్నారు.

స్వర్ణముఖి నది నుండి పేరూరు చెరువుకు చేరిన గంగ

- రైతులకు తోడ్పాటు అందించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక చొరవ,ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణతో ఎట్టకేలకు స్వర్ణముఖి నది నుంచి ఉరకలెత్తుతూ...గంగ శుక్రవారం మధ్యాహ్నంకు పేరూరు చెరువుకు చేరింది.ఇటీవల కురిసిన వర్షాలకు స్వర్ణ ముఖి నదిలో ప్రవాహం పెరిగింది. ఈనేపథ్యంలో నది నుంచి పేరూరు చెరువుకు నీళ్లు తీసుకువచ్చేందుకు చుట్టుపక్కల రైతులతోపాటు పేరూరు,చెర్లోపల్లి, పాతకాల్వ,సీ. మల్లవరం రైతులు నిర్ణయించారు.పేరూరు చెరువు జీర్ణోద్ధరణలో కీలక భూమికపోషించిన పేరూరు మాజీసర్పంచ్, ప్రస్తుత ఎంపీటీసీ మూలం చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని కలిశారు. పేరూరు చెరువుకు నీళ్లు తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు.అందుకు ఎమ్మెల్యే ఇరిగేషన్,తుడా అధికారులతో చర్చించారు.పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.అంతే కాకుండా ఇరిగేషన్,తుడా అధికారులను రైతులతో సమన్వయం చేశారు.స్వర్ణముఖి నుంచి నీటిని మళ్లించి చెరువుకు చేర్చారు.స్వర్ణముఖి నది నుంచి వేరూరు చెరువుకు నీటిని తీసుకువచ్చేందుకు రైతులు అధికారులు తీవ్రంగా శ్రమించారు. ముక్కోటి వద్ద గతంలో భారీ వర్షాల సమయంతో పడిన గండిని పూడ్చేందుకు భారీ తూములు తెప్పించారు.దారిని ఏర్పాటు చేశారు.అక్కడ నీటి లీకేజీ ఎక్కువగా ఉండటంతో పెద్ద పెద్ద బండరాలను అడ్డుగా వేసి లీకేజీని చాలా వరకు అరికట్టారు.అనంతరం స్వర్ణముఖిలో వస్తున్న నీటిని కాలువ ద్వారా శుక్రవారం మధ్యాహ్నంకు పేరూరు చెరువుకు చేర్చారు.మధ్యలో నది నుంచి చెరువు వరకు కాలువ మధ్యలోనూ,ఇరువైపుల పిచ్చిమొక్కలను యంత్రాలతో తొలగించారు. రియాల్టర్ల స్వార్థంతో..... స్వర్ణముఖి నది నుంచి పేరూరు చెరువుకు వచ్చే కాలువను సీ.మల్లవరం వద్ద కొందరు రియాల్టర్లు ఆక్రమించారు. కాలువ కట్టను ధ్వంసం చేసి పక్కనే ఉన్న వెంచర్లకు దారిని ఏర్పాటు చేసుకున్నారు.ఇలా మొత్తం మూడు చోట్ల ధ్వసం చేశారు. వీరిపైన ఇరిగేషన్ అధికారులు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాలువలో నీర్లు వస్తుండటంతో అక్కడ కట్టలను బలోపేతం చేయడం రైతులకు తలకుమించిన భారంగా మారింది.

రాచపాలెం గ్రామంలో 1.69 లక్షలతో అభివృద్ధి చేశాం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఓజిలి: రాచపాలెం గ్రామంలో గడిచిన మూడు సంవత్సరాలలో 1.69 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన శనివారం రాచపాలెం గ్రామంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖాదర్ బాషా, కొండూరు దామోదర్ రాజు , ఎస్.కె జానీ బాషా సర్పంచ్ శారదమ్మ ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ అర్హత ఉన్న వారికి నవరత్నాలు, వివిధ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి వివిధ అభివృద్ధి పథకాలు అందకపోతే వెంటనే అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రాచపాలెం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతు వారి జీవితాలు మెరుగుపరిచేందుకు మన ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే సంజీవయ్యకు రాచపాలెం వైసిపి నాయకులు క్రేన్ సహాయంతో గజమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లాజరస్ , ఎంపీడీవో రజనీకాంత్ వైసిపి నాయకులు జడ్పిటిసి రవీంద్ర రాజు,దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి ఉచ్చూరు హరి రెడ్డి, ముమ్మడి సుబ్బారావు ,ముప్పాళ్ళ మనోహర్ రాజు నాయుడుపేట చెందిన కిషోర్ యాదవ్, బట్ట బ్రదర్స్ అనిల్ యాదవ్, వృద్వి యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలి

-టీడీపీ నేత ప్రకాష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అన్నదాతలకు అవసరమైన యూరియా, పొటాష్, పాస్ఫరస్ వంటి ఎరువులు అందుబాటులోకి తీసుకురవాలని తిరుపతి పార్లమెంటు టీడీపీ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేడ, దిబ్బ ఎరువులు ఎంత వాడినా రసాయనిక ఎరువులు వాడకుంటే పంట దిగుబడి గణనీయంగా తగ్గి రైతులు అపార నష్టాన్ని చవిచూస్తున్నారని వాపోయారు. రైతులకు సాగునీరు పుష్కలంగా వున్నా ఎరువులు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా కోసం రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అధిక ధరలు వెచ్చించి తెచ్చుకుంటున్నారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఆర్ బీ కే లు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేదన్నారు. అలాగే చీడపీడలు నివారణకు పురుగుమందులు కూడా దొరక్క రైతులు పంటలపై ఆశలు వదులుకుంటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నదాతలకు అన్ని రకాలైన సబ్సిడీలు అందించిందిందని , కానీ నేడు ఏ ఒక్క రైతుకు కూడా సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అందజేయడం లేదని ధ్వజమెత్తారు . ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి అన్నదాతలకు ఎరువులు, పురుగు మందులు రైతులకు అందేలా చూడాలని ఆయన కోరారు.

అండగా ఉంటాం తొందరపాటు నిర్ణయాలు వద్దు

- జడ్పిటిసి యామినికి బాలినేని భరోసా

విశాలాంధ్ర - గూడూరు : ఎన్ని సమస్యలు తలెత్తినా మీకు అండగా ఉంటామని తొందరపాటు నిర్ణయాలు సరికాదని మూడు జిల్లాల కోఆర్డినేటర్ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి గూడూరు జడ్పిటిసి ఊటుకూరు యామిని, మహేందర్ రెడ్డిలకు భరోసా ఇచ్చారు. శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న బాలినేని శ్రీనివాసులు రెడ్డి జడ్పిటిసి యామిని, ఆమె భర్త మండల వైసీపీ నాయకులు మహేందర్ రెడ్డిని సమావేశం అనంతరం విడిగా పిలిచి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో అసంతృప్తి ఉందని నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి గౌరవం ఇవ్వకుండా తమ ఇష్టారాజ్యంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నట్లు బాలినేని దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. అంతేకాకుండా పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు పదవులు అంటగట్టడం కూడా పార్టీలో ఉన్న ముఖ్య నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనికి స్పందించిన బాలినేని సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారిస్తానని తొందరపాటు నిర్ణయాలు తీసుకొని పదవికి రాజీనామా వంటి ఆలోచనలను మానుకోవాలని సూచించారన్నారు.

వైసీపీ నియోజకవర్గ సమావేశంలో ఉద్రిక్తత

- ఎమ్మెల్యేపై నాయకుల నిరసన గళం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పీవీఆర్ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన వైసీపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం రసాభసగా మారింది. వైసీపీ నాయకులు కొంతమంది ఎమ్మెల్యే తీరుపై బాహాటంగా ఆరోపించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒక దశలో ఎమ్మెల్యే వర్గం వైసీపీ నాయకులు, ఇతర వైసీపీ నాయకుల నడుమ వాగ్వాదం పెరిగి తోపులాట చోటుచేసుకుంది. ఒక వర్గం వారు ఎమ్మెల్యేను బయటకు తుసుకెళ్లిపోయారు. దీంతో ఉద్రిక్తతతకు తెరపడింది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ముక్కంటి సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి, జగ్గయ్యపేట శాసనసభ్యులు ఉదయభాను వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో సతీష్ మాలిక్ వీరికి దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూ ర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ తనిఖీదారు హరిబాబుయాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర బిషప్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్: కల్వరి అపోస్తుల చర్చి లో ఉత్త రాంధ్ర బిషప్ కౌన్సిల్ సమావేశం శని వారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలిప్రవీణ్ విచ్చేసి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిషప్ కౌన్సిల్లో ఉన్న బిషప్ లు అందరూ ఉపా ధ్యాయులకే ఉపాధ్యాయులు అంటే స్కూల్ కి హెడ్మాస్టర్ లాంటివారని అన్నారు. ఒక మిషన్ సక్ర మంగా పనిచేస్తే దానిలో వచ్చే ప్రొడక్ట్స్ అన్ని క్రమంగా ఉంటాయని అం దుకే బిషప్ తండ్రిగార్లు ఈ ఐదు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రవర్తనలోనూ, మాటలోనూ, ప్రేమలోని, విశ్వాస ములోనూ, నీతిలోనూ ఏసుప్రభు వలే మాదిరిగా ఉండాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అన్నం రెడ్డి, ఆది రాజు , ఎమ్మెల్యే ,పెందుర్తి విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు అందరికీ బోధించే బిషప్ వంద మంది తండ్రిలను కలవడం సంతోషంగా ఉందని ఇది ఈ ప్రాంతానికి ఆశీర్వాదకరమని అదేవిధంగా ప్రభుత్వం గురించి , రాష్ట్రం గురించి ప్రార్థనలు చేయా లని కోరారు. ఈ కార్యక్రమము బిషప్ మామిడి జాన్ పాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ బాలరాజు ,బిషప్ విక్టర్ పాల్ బిషప్ బిషప్ నవీన్ , బిషప్ మోజస్, బిషప్ సుదర్శన్ రావు ,బిషప్ పి.డి.పాల్ ,బిషప్ సాల్మన్ రాజ్ ,బిషప్ మోహన్ కుమార్, బిషప్ దేవప్రసాద్, బిషప్ వరప్రసాద్ మధు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ ఆలయాలకు మహర్దశ తీసుకొస్తాం

- ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలకు మహర్దశ తీసుకువస్తామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చెప్పారు. దేవదాయశాఖ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్పతో కలసి శనివారం ఆయన అర్ధనారీశ్వర ఆలయం, ఏడగంగమ్మల ఆలయం, ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పరిశీలించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సూచనల మేరకు పురాణ ప్రసిద్ధి చెందిన అనుబంధ ఆలయాలను అభివృద్ధి చేయడానికి పరిశీలన చేపట్టామన్నారు. అర్ధనారీశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి సుమారు 200 మంది భక్తులు ఏకకాలంలో స్వామివారి అభిషేకం తిలకించే విధంగా విధంగా ముఖ మండపం, గర్భాలయం, ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక గ్రీనరీతో డెవలప్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడు గంగమ్మల ఆలయం పునర్నిర్మాణం చేసేందుకు పరిశీలన చేస్తున్నామన్నారు. అక్కడ అవసరమైన స్థలం కోసం స్థానికులతో చర్చిస్తామన్నారు. ఇక ప్రసన్న వరదరాజు స్వామి ఆలయం పునర్నిర్మాణానికి పనులు ప్రారంభించే విధంగా పరిశీలన చేశామన్నారు. పాత రాళ్లు సామర్థ్యం తగ్గిపోయి ఉండడంతో కొత్త రాళ్లతో నిర్మాణం చేసే విధంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రాళ్లు పరిశీలించిన స్థపతి కొత్త రాళ్లు వినియోగించాల్సిన అవసరం ఉంది అని ఇంజనీర్లు కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈ మురళీధర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఏఈ వేణుగోపాల్, పవన్, స్థపతి కుమార్, వర్క్ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, వైసీపీ నేతలు స్వర్ణ మూర్తి, సెన్నీరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్, పులి రామచంద్ర, పాలమంగళం రవి, కంఠా ఉదయ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోజా గారూ...! ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "రోజా గారూ...! మీకు రాజకీయ బిక్ష పెట్టింది ఎవరో మరచి పోయారు. జగన్ మెప్పు కోసం మీకు రాజకీయ బిక్ష పెట్టిన మహోన్నత వ్యక్తి నారా చంద్రబాబు నాయుడుపై పరుష పదజాలంతో విమర్శలు చేస్తున్నారు. మంత్రి అనే విషయం కూడా మరచినట్టున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలపై విమర్శలు చేసేటపుడు ఒళ్లు దగ్గర పెట్టుకో. లేదంటే ప్రజలు మీకు తగిన శాస్తి చేస్తారు" అని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుప్పం నియోజక వర్గాన్ని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయలేదని మంత్రి ఆర్ కే రోజా చేసిన విమర్శలు హాస్యాస్పదమన్నారు. చంద్రబాబునాయుడు కుప్పంను ఎలా అభివృద్ధి చేశారో ఏపీలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. కుప్పం ఒకపుడు ఎంతో వెనుకబడిన ప్రాంతమని.... చంద్రబాబు నాయుడు అక్కడు వెళ్లాక ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వైద్య, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాల లతో పాటు...పేదల పిల్లల చదువు కోసం గురుకుల విద్యాలయాలు కుప్పం నియోజకవర్గంలో స్థాపించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. నాగరికతకు చిహ్నాలైన జాతీయ, అంతరాష్ట్ర రహదారులు ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు హయాంలో కుప్పం ప్రజల జీవన విధానం ఎంతో మెరుగు పడిందని చక్రాల ఉష ఈ సందర్భంగా గుర్తు చేశారు. రోజాకు కూడా ఈ విషయం తెలిసినా... ఒప్పుకోవడానికి ఆమెకు అహం దెబ్బతింటోందన్నారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చడానికి... భూములు సస్యశ్యామలం చేయడానికి హంద్రీ-నీవా కాలువ తెస్తుంటే... వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉద్దేశ్య పూర్వకంగా పనులు ఆపేశారన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కుప్పంలో అభివృద్ధి పనులు ఏమి చేపట్టారో రోజా చెప్పాలని చక్రాల ఉష డిమాండు చేశారు. జగన్ పాలనతో నవంత్నాలు తప్ప కుప్పం ప్రజలకు మిగతా చేసింది ఏమీ లేదన్నారు. అది కూడా అనేక నిబంధనలు పెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందకుండా చేస్తున్నారని చక్రాల ఉష ఆరోపించారు. ఇలా చేస్తూ కుప్పం ప్రజలకు జగన్ ఏమో చేశాడని రోజా గొప్పలు చెబుతోందన్నారు. కుప్పం పురపాలక ఎన్నికల్లో ఓటుకు రూ.6వేలు ఇచ్చి గెలిచామని... అయినా మాకు ఒరిగింది ఏమీ లేదని వైసీపీ కౌన్సిలర్లు స్వయంగా చెబుతున్న విషయం రోజాకు తెలియదా అని ఆమె ప్రశ్నించారు. చంద్ర బాబునాయుడు సభలకు వచ్చే జన ప్రవాహం చూసి ఓర్వలేక జగన్ సర్కారు చీకటి జీవో నంబరు :1ని తెచ్చిందన్నారు. ఈ జీవోను చంద్ర బాబు ఉల్లంఘించారని రోజా చేస్తున్న విమర్శల్లో పస లేద న్నారు. వైసీపీ నేతలు ఈ జీవోను ఉల్లంఘించి సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నప్పటికీ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని చక్రాల ఉష ప్రశ్నించారు. చంద్రబాబు సభలకు వచ్చే అభిమానులను అడ్డుకోవడానికి వైసీపీ నేతలే కందుకూరు, గుంటూరు ఘటనలకు కారకుల య్యారని ఆమె ఆరోపించారు. ప్రజలకు ఈ విషయం తెలుసన్నారు. మంత్రి హోదాలో ఉన్న రోజా వాస్తవాలు తెలుసుకుని మాట్లా డాలనిచ క్రాలఉష హితవు పలికారు. లేదంటే ప్రజలే ఆమె తగిన శాస్తి చేస్తారని ఆమె హెచ్చరించారు.

శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,
గూడూరులో
O.S.No. 71/2018.

1.అందే చెల్లమ్మ.
2. అందే నరేష్. ... వాదులు
VS,
పుట్ట విజయమ్మ ... ప్రతి వాది,

To,
పుట్ట విజయమ్మ,
భర్త పుట్ట మునిరాజ,
వద్దిగుంట కండ్రిగ గ్రామం,
చిగురుపాడు పోస్ట్,
నాయుడుపేట మండలం,
తిరుపతి జిల్లా - 524126.

నోటీసు

ఇందు మూలముగా పై ప్రతివాదికి తెలియజేయుట ఏమనగా పై దావాలో వాదులు దావా షెడ్యూల్ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయమని కోరుతూ పై దావా వేసియున్నారు. పై దావా మీ నోటీసుకు గాను 20-01-2023కు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు మీరు ఉ.10.30 ని. పై కోర్టులో హాజరు అయి మీ సంజాయిషీ తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

మం. సోమశేఖర్, అడ్వకేట్,
నాయుడుపేట.